# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు పత్రిక

సంపుటి : 01 సంచిక : 33 మంగళవారం 21- 10 - 2025 పేజీలు : 4 వెల. 2 /-


## తెలంగాణ రాష్ట్ర డిజిపి సోదరుడు రంగనాథ్ రెడ్డి కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన... కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జుల మహేష్..



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతిని రంగారెడ్డి జిల్లా :–** తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సార్ సోదరుడు రంగనాథ్ రెడ్డి నివాసంలో దీపావళి పండుగ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పండగ శుభాకాంక్షలు తెలియజేసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ ఈ సందర్భంగా తెలిపారు

## ఘనంగా దీపావళి వేడుకలు ..దుకాణాల లో సందడే



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ: –** తెలంగాణ లో సోమవారం దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం పలు ఆలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. పలు ప్రాంతాల్లో బాణాసంచా దుకాణాలలో ప్రజలు వారు తీరి టపాకాయలు కొనుగోలు చేశారు. అనంతరం దీపావళి వేడుకలు జరుపుకున్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

## మృతుని కుటుంబానికి అవసరాల నిమిత్తం 5000 ఆర్థిక సాయం...

**శేఖర్ యాదవ్ సన్నాఫ్ అన్నయ్య కుటుంబానికి తన వంతు సాయం...**

**జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతపల్లి వెంకటయ్య గౌడ్...**



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం:–** రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కలకొండ గ్రామం. చనిపోయిన వ్యక్తి బైకాని శేఖర్ యాదవ్ సన్నా ఫ్ తానయ్య చంద్రంపల్లి గ్రామస్తుడు మరణం బైకాను శేఖర్ యాదవ్ సన్నాఫ్ తానయ్య మరణించిన విషయం తెలుసుకొని కలకొండ గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటయ్య గౌడ్ 5000 ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని ఓదాచారు. ఆ కుటుంబానికి తమవంతుగా జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం అందిస్తున్నాము అని ఇకముందు కూడా ఇలాంటి అవసరం ఉన్న నేను నా వంతుగా సాయం అందిస్తాను అని చింతపల్లి వెంకటయ్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బైక్ అని మల్లేష్ యాదవ్. కొండల్ యాదవ్. కృష్ణ యాదవ్. ఎరుకల ముత్యాలు . బలరాం. తానయ్య. శేఖర్ గౌడ్. కలకొండ గ్రామస్తులు. మల్లేష్ గౌడ్ సుమన్ గౌడ్ యాదయ్య మల్లేష్ యాదవ్ నరసింహ యాదవ్ నాగేష్ సత్యనారి . జాంగిర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చుట్టుపక్కల తండా గ్రామ ప్రజలకు ఇబ్బంది కలగకుండా..

**రోడ్డు విశాలం ముండ్ల చెట్లను తొలగింపు**

**తన గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు కూడా అభివృద్ధి దిశగా...**

**అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్... చింతపల్లి వెంకటయ్య గౌడ్**



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రంగారెడ్డి జిల్లా:–** మాడుగుల మండలం కలకొండ గ్రామంలో చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో కలకొండ గ్రామం నుంచి సెంట్రల్ గడ్డ తండా పోయే దారిలో రోడ్డుకు విరువైపులా కంప చెట్లు భారీగా పెరిగి తాండ వాస్తవులకు. వాహనదారులకు రైతులకు. ముఖ్యంగా బస్సుల స్కూలుకి వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు కావడంతో చింతపల్లి వెంకటయ్య గౌడ్ ముందల కొచ్చి మూడు కిలోమీటర్ల పొడుగు కంప చెట్లను తొలగించాలని జెసిబి పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో కలకొండ వాస్తవులు తండవాస్తవులు. సముద్రాల వెంకటయ్య. చింతపల్లి మల్లేష్. బచ్చమోని మల్లేష్ యాదవ్. సుమన్ గౌడ్. చింతపల్లి నరసింహ. బచ్చమోని రాములు. డొంకి సాయిల్. రెడ్డిమోని వెంకటయ్య. నాయిని సత్యనారాయణ. నాగేష్. గోరంట్ల లింగయ్య. శేఖర్. కురుమ వెంకటేష్. భక్య నాయక్. శ్రీధర్ నాయక్. ఒసేరాం.. గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

## సీఎం రేవంత్‌రెడ్డితో కొండా దంపతుల భేటీ




హైదరాబాద్, అక్టోబర్ 20: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మంత్రి కొండా సురేఖ ఫ్యామిలీ భేటీ అయింది. ఈ దీపావళి పండుగ సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసానికి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి వెళ్లారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా కొండా దంపతుల వెంట సీఎం నివాసానికి వెళ్లారు. తెలంగాణ కాంగ్రెస్ లో కొన్ని రోజులుగా మంత్రి కొండా సురేఖ విషయంలో వివాదం రేగుతోంది. దీనికి సంబంధించి ఈ భేటీలో ప్రధానంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఇటీవల తొలగించడం, ఆయన కోసం పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లడం తదితర పరిణామాలు చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో ఈ భేటీ జరిగినట్టు సమాచారం. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మంత్రి కొండా సురేఖ దంపతులు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసులకే రక్షణ లేని పరిస్థితి దురదృష్టకరం:

హైదరాబాద్, అక్టోబర్ 20: చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని మాజీ మంత్రి హరీష్ రావు ఈరోజు (సోమవారం) దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీమంత్రి మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ అంటేనే ఒకప్పుడు మతసామరస్యానికి ప్రతీకగా ఉండేదని గుర్తుచేశారు. చార్మినార్‌లో అమ్మవారి దేవాలయం ఉ ండడం.. హిందువులు ముస్లింలను గౌరవించడం, ముస్లింలు హిందువులను గౌరవించడం వంటి సాంప్రదాయాలు ఉన్న గొప్ప సంస్కృతి మనదని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో పోలీసులకే రక్షణ లేని పరిస్థితి ఉందన్నారు. పోలీస్ కానిస్టేబుల్‌ను ఒక రౌడీషీటర్ చంపడం చాలా దురదృష్టకర సంఘటనగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రే హోంమంత్రి అయ్యుండి కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలు విఫలమయ్యాయని విమర్శించారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైందని వ్యాఖ్యలు చేశారు. చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని... వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు తగ్గిపోయి గుండాల రాజ్యం ఏర్పడిందని దుయ్యబట్టారు. ప్రజల ప్రాణ, మానాలకు రక్షణ కల్పించే పోలీసులకే రక్షణ లేని పరిస్థితి ఏర్పడడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొని అభివృద్ధిలో ముందుకు సాగాలని అమ్మవారిని ప్రార్థించడం జరిగిందని తెలిపారు. కేబినెట్‌లో ఏం జరిగిందో తాను చెప్పాల్సిన పనిలేదని... స్వయానా మంత్రి కుమార్తెనే చెప్పిందన్నారు. గన్ ఎవరు తెచ్చారనే దానిపై సమాధానం చెప్పాలని డిమాండ్



చేశారు. తుపాకులు పెట్టి అక్రమార్జన చేస్తున్నారన్న దానిపై ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఈ ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో కమిషన్ వేసి నిజానిజాలు తేల్చాలన్నారు. తప్పులు చేయకపోతే మంత్రి ఇంటికి పోలీసులు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పెట్టుబడిదారులకు స్వర్గధాయంగా మారిస్తే ఈ ప్రభుత్వం తుపాకులు పెట్టి పెట్టుబడిదారులను భయపెడుతున్నారని ఫైర్ అయ్యారు. 'పాలన చేస్తున్నారా? వాటాలు పంచుకోవడానికి మీలో మీరు తన్నుకు చస్తున్నారా? మేము అగ్రికల్చర్‌ను పెంచితే.. కాంగ్రెస్ ప్రభుత్వం గన్ కల్చర్‌ను పెంచింది' అంటూ మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## నిజామాబాద్ కానిస్టేబుల్ హత్యకేసు నిందితుడు మృతి



నిజామాబాద్, అక్టోబర్ 20: కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో నిందితుడైన రియాజ్ మృతి చెందాడు. పోలీసుల ఎన్‌కౌంటర్‌లో రియాజ్ ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం నాడు రియాజ్‌ను చూసిన పోలీస్ కానిస్టేబుల్ ఆసిఫ్.. అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య పెనుగులాట జరిగింది. రియాజ్‌ను పట్టుకునే క్రమంలో ఆసిఫ్ దాడి చేయాల్సి వచ్చింది. దీంతో రియాజ్‌కు గాయాలయ్యాయి. అతన్ని నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చేర్పించారు. రియాజ్‌కు సెక్యూరిటీగా ఇద్దరు కానిస్టేబుళ్లను నియమించారు. అయితే, బందోబస్తులో ఉన్న ఏఆర్ కానిస్టేబుల్ దగ్గర నుంచి వెపన్‌ను లాక్కొని పారిపోయే ప్రయత్నం చేశాడు రియాజ్. ఈ ప్రయత్నంలో ఏఆర్ కానిస్టేబుల్‌కి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే అలర్ట్ అయిన మరో కానిస్టేబుల్.. రియాజ్‌పై కాల్పులు జరిపాడు. దీంతో రియాజ్ ప్రాణాలు కోల్పోయాడు. ఎన్‌కౌంటర్‌పై డీజీపీ శివధర్ రెడ్డి వివరణ..

రియాజ్ ఎన్‌కౌంటర్‌పై డీజీపీ శివధర్ రెడ్డి వివరణ ఇచ్చారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడిన డీజీపీ.. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. 'రియాజ్ తప్పించుకుని పారిపోతూ పోలీసులపై దాడికి పాల్పడ్డాడు. పోలీసుల దగ్గరున్న వెపన్ తీసుకొని కాల్పులకు ప్రయత్నించాడు. రియాజ్‌ను పట్టుకునేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నం చేశారు. మరోసారి కాల్పులు జరపడంతో పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో రియాజ్ చనిపోయాడు. నిన్న రియాజ్‌ను పట్టుకునే క్రమంలో కానిస్టేబుల్ ఆసిఫ్‌పై దాడి చేశాడు. ఇవాళ మరొక కానిస్టేబుల్‌ని గాయపరిచి పారిపోయేందుకు యత్నించాడు. బాత్రూమ్ కోసం వెళ్లి తిరిగి వస్తూ దాడికి తెగబడ్డాడు రియాజ్. పోలీసుల దగ్గరున్న వెపన్ లాక్కొని పారిపోయేందుకు ప్రయత్నించాడు. రియాజ్ గన్ ఫైర్ చేసి ఉంటే చాలా ప్రాణాలు పోయేవి. ప్రజల ప్రాణాలు కాపాడే ప్రయత్నంలో కాల్పులు జరిగాయి.' డీజీపీ శివధర్ రెడ్డి వివరించారు.

# పోలీసులు అప్రమత్తం.. ప్రజలకు కీలక సూచన




హైదరాబాద్, అక్టోబర్ 20: సైబర్ నేరాల నియంత్రణకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. కానీ ఈ నేరాల బారిన పడిన వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అలాగే భారీగా లోన్ యాప్‌లు సైతం పెరిగాయి. వీటిలో అసలు ఏదో.. నకిలీది ఏదో తెలుసుకోలేని పరిస్థితి నెలకొంది. దీంతో తెలంగాణ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ సందర్భంగా ప్రజలకు తెలంగాణ పోలీసులు కీలక సూచనలు చేశారు. అన్ని ఇన్‌స్టాంట్ లోన్ యాప్స్ సురక్షితం కాదని స్పష్టం చేసింది. సులభంగా లోన్ వస్తుందంటే.. నమ్మొద్దని సూచించింది. ఒక్క లింక్ క్లిక్ చేస్తే.. లోన్ వస్తుందనేది అబద్ధమని తెలిపింది. రుణం కోసం కనిపించిన యాప్స్ అన్నీ డౌన్ లోడ్ చేయవద్దని పేర్కొంది. ఏపీకే ఫైల్స్‌ను అసలు ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేయొద్దని వివరించింది. యాప్స్‌కు మీ మొబైల్‌లో అసలు అనుమతి ఇవ్వవద్దంది. లోన్ కంటే మీ వ్యక్తిగత డేటా చాలా ముఖ్యమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని తెలంగాణ పోలీసులు కీలక సూచన చేసింది. మరోవైపు సైబర్ నేరగాళ్లు అనేక నకిలీ యాప్‌ల ద్వారా రుణాల పేరుతో ఆకర్షిస్తున్నారు. నకిలీ వెబ్ సైట్లు, సోషల్ మీడియా ప్రకటనలు, ఫోన్ కాల్స్ ద్వారా సంప్రదింపులు జరుపుతారు. వెంటనే లోన్ ఆమోదం, స్వల్ప వడ్డీ రేట్ల పేరుతో వల వేస్తారు. రుణం ఆమోదం కోసం ముందుగా కొంత చెల్లించాలని చెబుతారు. అలా నగదు దోచుకుంటారు. లేకుంటే లోన్ తీసుకునే వ్యక్తికి సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలిస్తారు. అలా లోన్ తీసుకున్న వారు.. ఆ తర్వాత నుంచి వివిధ మార్గాల్లో వేధింపులకు గురవుతారు. తీసుకున్న లోన్ చెల్లించిన సరే.. ఇంకా చెల్లించాల్సిన నగదు బకాయిలుగా ఉందంటూ ఒత్తిడి చేస్తారు. దీంతో తీవ్ర ఒత్తిడిని తట్టుకోలేక లోన్ తీసుకున్న వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ తరహా ఘటనలు తెలుగు రాష్ట్రాల్లో అత్యధికమయ్యాయి. ఇలా బాధితులుగా మారిన వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీసులు.. ప్రజలకు ఈ కీలక సూచనలు చేశారు.

# వచ్చేనెల 3 నుంచి కాలేజీల సమ్మె ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం

**ప్రైవేటు కళాశాలల సమాఖ్య నిర్ణయం**
**ఈ నెల 22న ప్రభుత్వానికి నోటీసులు**
**సర్కారుపై నమ్మకం సన్నగిల్లుతోంది**
**ప్రభుత్వ తీరుతో కాలేజీలను**
**కొనసాగించలేని దుస్థితి: యాజమాన్యాలు**



హైదరాబాద్, అక్టోబరు 19 ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం మరోసారి సమ్మె బాట పట్టాలని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు నిర్ణయించాయి. ఫీజుల చెల్లింపు కోసం గడచిన నెల రోజులుగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నా ఫలితం లేకుండా పోయిందని, అందుకే నవంబరు 3 నుంచి కాలేజీల నిరవధిక బంద్ పాటించాలని నిర్ణయించామని ప్రైవేటు కళాశాలల యాజమాన్య సంఘాల సమాఖ్య ప్రకటించింది. సమ్మెకు సంబంధించి ఈ నెల 22న ప్రభుత్వానికి నోటీసులు అందజేస్తామని తెలిపింది. ఆదివారం సమాఖ్య కార్యవర్గం సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. ఫీజుల విషయంలో ప్రభుత్వం నుంచి చిత్తశుద్ధి కరువైందని సమాఖ్య ప్రతినిధులు ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు హామీ ఇచ్చినా.. దీపావళికి ముందు రూ.1200 కోట్ల బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల విద్యాశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ గురించి కనీసం చర్చించకపోవడం తమకు తీవ్ర ఆవేదన కలిగించిందని సమాఖ్య అధ్యక్షుడు రమేశ్‌బాబు తెలిపారు. విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విశ్వాసంతో ఇప్పటివరకు సమ్మెను వాయిదా వేస్తూ వచ్చామని, కానీ.. రోజురోజుకూ సీఎంపై నమ్మకం సన్నగిల్లుతోందని అన్నారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో ప్రైవేటు కళాశాలలు నడిపించలేని స్థితిలో ఉన్నాయని, మరో మార్గం లేకనే సమ్మె చేస్తున్నామని తెలిపారు. కాగా, ఆదివారం కార్యవర్గ సమావేశానికి ముందు సమాఖ్య సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సలహాదారుగా ఉన్న కె.కేశవరావుతో సమావేశమై చర్చించారు. ముఖ్యమంత్రితో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# 20 గుంటల భూమి కోసం..కన్నతల్లిని కడతేర్చిన కూతురు

**20 గుంటల భూమి కోసం ఓ మహిళ తన కన్నతల్లినే కడతేర్చింది. భర్త, మరొకరితో కలిసి ఘాతుకానికి తెగబడింది. నిద్రలో ఉన్న తల్లి గొంతునులిమి ప్రాణం తీయడమే...**

**తల్లి నిద్రలో ఉండగా గొంతునులిమి హత్య**
**కాలును కోసి వెండి కడియం అపహరణ**
**మృతదేహాన్ని చెరువులో పారేసిన వైనం**
**కనిపించట్లేదంటూ పోలీసులకు ఫిర్యాదు**
**మృతదేహం లభించడంతో గుట్టు రట్టు**
**సిద్దిపేట జిల్లా మినాజీపేటలో ఘటన**



వర్గల్, అక్టోబరు 19 20 గుంటల భూమి కోసం ఓ మహిళ తన కన్నతల్లినే కడతేర్చింది. భర్త, మరొకరితో కలిసి ఘాతుకానికి తెగబడింది. నిద్రలో ఉన్న తల్లి గొంతునులిమి ప్రాణం తీయడమే కాక, తల్లి కాలును కత్తితో కోసి.. కాలికి ఉన్న వెండి కడియాలు కాజేసింది. మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్‌లో పెట్టి చెరువులో పారేసింది. ఆపై, అమ్మ కనిపించడం లేదంటూ అమాయకంగా పోలీసులకు ఫిర్యాదు చేసింది. కానీ, చెరువులో పారేసిన మృతదేహం ఎనిమిది రోజుల తర్వాత లభించడంతో ఆ కూతురు కిరాతకం బయటపడింది. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మినాజీపేటలో జరిగిన ఈ దారుణ ఘటనలో మంకని బాలమణి (55) అనే మహిళ తన కూతురి చేతిలో హత్యకు గురైంది. ఇందుకు సంబంధించి గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మినాజీపేటకు చెందిన మంకని బాలమణి (55), చిన్న బాలనర్సయ్య దంపతులకు లావణ్య, నవనీత అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కూతురు లావణ్యకు ములుగు మండలం తునికి బొల్లారం గ్రామానికి చెందిన బిక్షపతితో ఎనిమిదేళ్ల క్రితం వివాహమైంది. చిన్న కూతురు నవనీతకు మినాజీపేటకే చెందిన మధుతో పెళ్లయింది. మధుకు రక్తసంబంధీకులు ఎవ్వరూ లేకపోవడంతో నవనీత దంపతులు బాలామణితో కలిసే ఉంటున్నారు. బాలమణి తమకున్న రెండెకరాల వ్యవసాయ భూమిలో కొంత భూమిని గతంలో లావణ్య పేరును రాసింది. మరికొంత భూమిని అమ్మి వచ్చిన డబ్బును చిన్నకూతురు నవనీతకు ఇచ్చింది. మరో 20గుంటల భూమిని లావణ్య ఇవ్వాలని, అది పోగా మిగిలిన భూమిని నవనీతకు ఇవ్వాలని అనుకుంది. ఇదే విషయాన్ని నవనీతకు చెప్పింది. కానీ, అక్కకు భూమి ఇవ్వడం ఇష్టం లేని నవనీత తల్లితో గొడవ పడింది. మరోపక్క, బాలమణి కొద్ది నెలల క్రితం తూప్రాన్ మండలం యావపురంలో ఉంటున్న తన అక్క కొడుకు రాయని గౌరయ్యకు రూ.3లక్షలు అప్పుగా ఇచ్చింది. ఆ విషయం లో బాలమణి, గౌరయ్యకు గొడవలు ఉన్నాయి.

**తల్లిని చంపేందుకు పథకం**

తల్లి బతికుంటే 20 గుంటల భూమి అక్కకు వెళ్లిపోతుందని భావించిన నవనీత.. తల్లి అడ్డుతొలగించుకునేందుకు నిర్ణయించుకుంది. తల్లిని హత్య చేసేందుకు భర్తతోపాటు, గౌరయ్యతో చేయి కలిపింది. తమకు సహకరిస్తే రూ.3 లక్షలు తిరిగి ఇవ్వాల్సిన అవసరం లేదని చెప్పి గౌరయ్యను ఒప్పించింది. ఇక, అక్టోబరు 10వ తేదీ రాత్రి తండ్రి బాలనర్సయ్య ఇంటి బయట నిద్రిస్తుండగా.. నవనీత, ఆమె భర్త మధు, గౌరయ్య ఇంట్లోకి ప్రవేశించారు. నిద్రలో ఉన్న బాలమణి కదలకుండా కాళ్లు, చేతులు పట్టుకొని ముక్కు, నోరు మూసి, గొంతునులిమి చంపేశారు. అనంతరం బాలమణి మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి గౌరయ్య తెచ్చిన ఆటోలో ఎక్కించి తునికి బొల్లారం సమీపంలోని అయ్యప్ప చెరువుకి తీసుకెళ్లారు. అక్కడ తొలుత బాలమణి కాళ్లకు ఉన్న వెండి కడియాలు తీసుకున్నారు. ఎడమ కాలు కడియం రాకపోవడంతో కత్తితో ఆ కాలును రెండుగా కోసి మరీ కడియాన్ని తీసుకున్నారు. ఆ తర్వాత మృతదేహాన్ని చెరువులో పారేశారు. అనంతరం తల్లి కనిపించడం లేదంటూ నవనీత ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు పెట్టారు. ఈ క్రమంలో శనివారం(అక్టోబరు 18) సదరు చెరువులో కుళ్లిపోయిన స్థితిలో ఓ మృతదేహం లభించగా.. అది బాలమణి మృతదేహమేనని, ఆమె హత్యకు గురైందని పోలీసులు గుర్తించారు. ఆపై, నవనీత, లావణ్యను పోలీసులు విచారించగా.. నవనీత చేసిన ఘోరాన్ని బయటపెట్టింది. దీంతో నవనీత, ఆ భర్త మధు, వారికి సహకరించిన గౌరయ్యను పోలీసులు అరెస్టు చేశారు.

# యాసంగి సన్నాల బోనస్ ఎప్పుడిస్తారో?

**4 నెలలుగా ధాన్యం రైతుల ఎదురుచూపులు**
**మొత్తం 23.36 లక్షల టన్నుల సన్నాల కొనుగోళ్లు**
**వీటికి సంబంధించి రూ.1,168 కోట్ల బకాయిలు**
**తాజాగా వానాకాలం ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం**
**రెండు సీజన్లవి కలిపి ఇస్తారా? వేర్వేరుగా ఇస్తారా? అని ప్రశ్న**



హైదరాబాద్, అక్టోబరు 19 : వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో... గత యాసంగి సీజన్‌కు సంబంధించిన బోనస్ బకాయిల సంగతేంటి? అనేది రైతుల్లో చర్చనీయాంశంగా మారింది. 4 నెలలుగా సన్నాల బోనస్ కోసం రైతులు ఎదురు చూస్తుండగా... ఆర్థిక శాఖ నుంచి ఇంకా నిధులు విడుదల కావడంలేదు. మరోవైపు.. మళ్లీ ఖరీఫ్ కొనుగోళ్ల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రెండు సీజన్ల బోనస్ డబ్బులు ఒకేసారి చెల్లిస్తారా? ముందు పాత బకాయిలు చెల్లిస్తారా? లేకపోతే యాసంగి బకాయిలు అలాగే ఉంచి... ప్రస్తుత వానాకాలం బోనస్ చెల్లిస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గత (2024– 25) యాసంగి సీజన్‌కు మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం 74.40 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసింది. సేకరించిన ధాన్యంలో దొడ్డు రకాలు 51.04 లక్షల టన్నులు కాగా, సన్న రకాలు 23.36 లక్షల టన్నులు ఉన్నాయి. దొడ్డు, సన్న రకాలకు కనీస మద్దతు ధర(ఎమ్మెస్పీ) ప్రకారం అప్పుడే చెల్లింపులు పూర్తి చేశారు. అయితే, సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ మాత్రం చెల్లించలేదు. ఇందుకు సంబంధించి మొత్తం రూ. 1,168 కోట్ల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రంలో ధాన్యం సేకరణకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ.. నాలుగైదు రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలకు నగదు బదిలీ చేస్తుంది. అయితే, బోనస్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేస్తున్న నేపథ్యంలో ఓపీఎమ్మెస్ (ఆన్‌లైన్ ప్రొక్యూర్మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) చెల్లించడానికి అవకాశం లేదు. ఈక్రమంలోనే ఎమ్మెస్పీ చెల్లింపులు, బోనస్ చెల్లింపులు వేర్వేరుగా జరుగుతున్నాయి. బోనస్ చెల్లింపులకు సంబంధించిన ప్రతిపాదనలను గతంలోనే పౌరసరఫరాల సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించగా.. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉంది. ఈలోగా ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభం కావడంతో పాత బకాయిల సంగతేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు.


# శబ్దాలు లేకుండా ఒత్తిడితో టన్నెల్ తవ్వకం




హైదరాబాద్, అక్టోబరు 19 : భారీ శబ్దాలు లేకుండా ఒత్తిడితో మట్టి/రాళ్లను తొలగించే పేలుడు పదార్థాలను శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్(ఎసఎల్‌బీసీ) టన్నెల్ తవ్వకంలో వినియోగించాలని నిపుణులు భావిస్తున్నారు. గత ఫిబ్రవరిలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో శ్రీశైలం వైపు ప్రమాదం జరిగి... పనులు ఆగిపోయిన విషయం విదితమే. టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం) కూడా ధ్వంసమయింది. దాంతో ఇన్‌లెట్(శ్రీశైలం) వైపు టీబీఎం విడిభాగాలను బయటికి తెచ్చారు. ఔట్‌లెట్ (మన్నెవారిపల్లి, అచ్చంపేట) వైపు కూడా టీబీఎంతో తవ్వకాలు చేపట్టరాదని నిర్ణయం తీసుకొని... ఈ టీబీఎంను కూడా తొలగిస్తున్నారు. తాజాగా ఈనెలాఖరులోగా హెలికాప్టర్ ఆధారంగా జియో మ్యాగ్నటిక్ సర్వే పూర్తిచేసి, నవంబరు/డిసెంబరులో డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ (డీబీఎం) విధానంలో టన్నెల్ తవ్వకాన్ని పునః ప్రా రంభించనున్నారు. ఈలోగా క్యాబినెట్‌లోనూ చర్చిం చి, దీనికి ఆమోదం తెలుపనున్నారు. డీబీఎం విధానంలో తవ్వకం జరిపే క్రమంలో తొలి నెలరోజులు అత్యంత అప్రమత్తంగా ఉండనున్నారు. అయితే పేలుడు పదార్థాలు వినియోగించి.. డీబీఎం విధానం లో తవ్వుతుంటే వెలువడే ధూళితో పాటు విషపూరిత పొగ వల్ల పలు ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయన్న ఆందోళనా ఉంది. అయితే, ప్రస్తుతం పొగ, ఇతర ధూళిని బయటికి తీసుకెళ్లే వ్యవస్థలు ఉండటం వల్ల సమస్యలు రావనే భావనతో నిపుణులు ఉన్నారు. డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో టన్నెల్ తవ్వుతుంటే.. ఉపరితలంపై శబ్దాలు ఏ విధంగా ఉంటాయనే దాన్ని లెక్కించడానికి ప్రత్యేక పరికరాలు బిగించనున్నారు. ప్రత్యేక ఉపకరణాలతో నెలరోజులపాటు శబ్దాల తీవ్రతను తెలుసుకోనున్నారు. టన్నెల్ అంతా అమ్రాబాద్ పులుల అభయారణ్యం ప్రాంతంలో ఉండటంతో ప్రత్యేక జాగ్రతలు తీసుకోనున్నారు. టన్నెల్ ఏ మార్గం నుంచి పోనుందనే సర్వే ఈ నెలాఖరులోగా పూర్తయితే ఇన్‌లెట్, ఔట్‌లెట్ వైపు భూఉపరితలంలో ప్రత్యేక పరికరాలు పెట్టనున్నారు.

అమెరికా నుంచి పేలుడు పదార్థాలు శబ్దాలు లేకుండా ఒత్తిడితో రాళ్లు/రప్పలు/మట్టిని కదిలించి.. కిందపడేసే పేలుడు పదార్థాలను అమెరికాలోని ఆటోస్టెమ్ అనే కంపెనీ తయారు చేస్తోందని గుర్తించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకం పనులకు పునఃప్రారంభించడానికి క్యాబినెట్ ఆమోదించిన వెంటనే అమెరికన్ కంపెనీతో నిపుణులు సంప్రదింపులు జరుపనున్నారు. సొరంగం లోపల సురక్షితమైన పని వాతావర ణం ఉండేలా చూసుకోవడానికి అన్ని అంశాలను పరిశీలిస్తున్నామని నీటిపారుదలశాఖ అధికారి ఒకరు తెలిపారు. హెలికాప్టర్ సర్వే పూర్తయ్యాక సొరంగం వెళుతున్న దారిలో భూమి ఏ విధంగా ఉంది...? ఏయే రాళ్లు అడ్డం రానున్నాయనే సమాచారం రానుందని, దీనిఆధారంగా టన్నెల్ పనులను పూర్తిచేస్తామని టన్నెలింగ్ రంగ నిపుణులు పేర్కొన్నారు.

# ట్రేడింగ్‌లో లాభాలంటూ మోసం


Kandukuru Sulthan Ahmed Khan


Kandukuru Sulthan Ahmed Khan

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 19 : ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో అధిక లాభాలంటూ.. నమ్మించి రూ. లక్షలు కొల్లగొడుతున్న సైబర్ క్రిమినల్స్‌కు సహకరిస్తున్న నిందితుడిని సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. అనంతపురానికి చెందిన కందుకూరు సుల్తాన్ అహ్మద్‌ఖాన్‌ను ఈ కేసులో అరెస్టు చేశారు. డీసీపీ ధార కవిత తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని కళ్యాణ్‌నగర్ ప్రాంతానికి చెందిన వ్యక్తికి వాట్సాపలో ఒక సందేశం వచ్చింది. ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే స్వల్ప కాలంలోనే అధిక లాభాలు వస్తాయని అందులో ఉంది. ఆ మెసేజ్ లింకును తెరవగానే గుర్తుతెలియని వ్యక్తులు లైన్‌లోకి వచ్చారు. ట్రేడింగ్ గురించి, అందులో వచ్చే లాభాల గురించి, ఇన్వెస్టమెంట్ చేయాల్సిన గ్రూపుల గురించి వివరించారు. నవుమా 915 ఇన్‌సైట్ స్టాక్స్ అనే గ్రూపులో బాధితుణ్ని చేర్పించారు. ముందుగా స్వల్ప మొత్తంలో పెట్టుబడులు పెట్టించి మంచి లాభాలు చూపించారు. ఆ తర్వాత నెమ్మదిగా బాధితుడి నుంచి రూ. 24.71 లక్షల పెట్టుబడులు పెట్టించారు. కొద్ది రోజుల తర్వాత లాభాలతో కలిపి రూ. 40.60 లక్షలు వచ్చినట్లు చూపించారు. ఎక్కువ మొత్తంలో లాభాలు వచ్చాయని సంతోష పడిన బాధితుడు వాటిని విత్‌డ్రా చేసుకోవాలని ప్రయత్నించగా ఆ ఆప్షన్ క్లోజ్ చేశారు. ఇదేంటని ప్రశ్నిస్తే అదనంగా రూ. 23 లక్షలు చెల్లించాలన్నారు. దాంతో బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు సాంకేతిక ఆధారాలు సేకరించి.. బాధితుడు చెల్లించిన డబ్బు అనంతపురానికి చెందిన సుల్తాన్ అహ్మద్ ఖాన్ ఖాతాకు చేరినట్లు గుర్తించారు. నిందితుడి కోసం గాలించి తిరుపతిలో అరెస్టు చేశారు. అతడిని విచారించగా సైబర్ క్రిమినల్స్‌కు తన బ్యాంకు ఖాతాను రూ. 2 లక్షల కమీషన్‌పై అద్దెకు ఇచ్చినట్లు తేలింది. అంతేకాకుండా అతను మరికొన్ని బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి 20 శాతం కమీషన్‌కు సైబర్ క్రిమినల్స్‌కు అద్దెకు ఇచ్చినట్లు తెలిసింది. ఆయా ఖాతాల్లో ఇప్పటి వరకు రూ. 3 కోట్ల వరకు అనధికారిక లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. దేశవ్యాప్తంగా ఇతనిపై 15 కేసులు నమోదయ్యాయి. కాగా.. ఏపీ, తెలంగాణలో 8 కేసులు ఉన్నట్లు గుర్తించారు.

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం




తంగళ్లపల్లి, అక్టోబరు 19కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందని సీఐటీ యూ రాష్ట్ర కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు విమర్శిం చారు. ఆదివారం తంగళ్లపల్లి మండల కేంద్రంలో తెలం గాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాజన్న సిరిసిల్ల జిల్లా 4వ మహాసభలు జిల్లా అ?ధ్యక్షుడు మల్యాల నర్సయ్య అధ్య క్షతన జరిగాయి. ముందుగా తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు దాచారం భూమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజ రైన ఎరవెల్లి ముత్యంరావు మాట్లడుతూ గ్రామ పంచా యతీ ఉద్యోగ, కార్మికులు నిత్యం గ్రామాల్లో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, డంపింగ్ యార్డ్స్, హరితహారం, వైకుంఠధామా లు, ప్రకృతివనాల నిర్వహణతో పాటు పల్స్‌పోలియో, ఒటరు నమో దు, ఎన్నికల నిర్వహణలాంటి ప్రభుత్వ కార్యక్రమాల్లో పనులు చేస్తు న్నారన్నారు. కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వాలు గాలికి వదిలేస్తు న్నాయని మండిపడ్డారు. అట్టడుగు వర్గాలకు సంబంధించిన పంచా యతీ సిబ్బందికి సీఐటీయూ అండగా నిలబడి అనేక ఆందోళన, పోరాటాలు, సమ్మెలు చేసినప్పటికీ ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. పంచాయతీ సిబ్బందికి పని భారాన్ని పెంచి వారిని బానిసలుగా మార్చే మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు, జీవో నంబరు 51 సవర ణ, కేటగిరీలను కొనసాగించడం, వేతనాలను 2వ పీఆర్సీ పరిధిలోకి తీసుకురావడం, వేతనాల పెంపు, ఉద్యోగ భద్ర త, పర్మినెంట్, అర్హత కలిగిన వారికి పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి రాబో యే రోజుల్లో పోరాటాలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని గ్రామపం చాయతీ ఉ ద్యోగ, కార్మికులందరు ఐక్యంగా పాల్గొని హక్కులను సాధించుకోవాలన్నారు. అనంతరం 33మందితో జిల్లా నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా కోడం రమ ణ, అధ్యక్షుడిగా బుర్ర శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా మల్యాల నర్స య్య, ఉపాధ్యక్షులుగా అన్నల్‌దాస్ గణేశ్, వర్కోలు మల్లయ్య, అక్కల అంజయ్య, లోకిని శ్రీనివాస్, సహాయకార్యదర్శులుగా నారాపురం నర్స య్య, సందెల మ హేష్, మామిడి నరేష్‌లతో పాటు మండలాల అధ్య క్షులు, కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, ఉపాధ్యక్షులు మూషం రమేష్, సహాయ కార్యదర్శి సూరం పద్మ, ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల, కంసాని రవి, నేరెల్ల రాజు, ఆశోక్, కిరణ్, వజ్రవ్వ, జ్యోతి, లచ్చవ్వ, కనకవ్వ, పుష్పల, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 14 నర్సింగ్ స్కూళ్లకు షోకాజ్

హైదరాబాద్, అక్టోబరు 19 : నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 14 నర్సింగ్ విద్యాసంస్థలకు వైద్య విద్య సంచాలకుడు (అకడమిక్) షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆ నోటీసుల్లో పేర్కొన్న అంశాలకు వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. వాటిలో ఏడు నర్సింగ్ కాలేజీలు ప్రభుత్వం వద్ద అనుమతి తీసుకున్నప్పుడు ఇచ్చిన చిరునామా ఒకటి కాగా.. ప్రస్తుతం అవి నడుస్తున్నది మరొకచోట అనే విషయం తనిఖీల్లో వెలుగుచూసింది. మరో ఏడు నర్సింగ్ స్కూల్స్‌లో.. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనల మేరకు కనీస మౌలిక సదుపాయాలు లేవని, తగినంతమంది అధ్యాపకులు లేరని తేలింది. నిబంధనల ప్రకారం లేని నర్సింగ్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలంటూ ప్రభుత్వానికి వైద్యశాఖ నివేదిక ఇచ్చినట్లు సమాచారం. తెలంగాణలో నర్సింగ్ స్కూల్స్, కాలేజీలపై ప్రభుత్వానికి కొన్నాళ్లుగా పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో ఈ అంశంపై దృష్టి సారించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రిర దామోదర రాజనర్సింహ.. తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, నల్లగొండ జిల్లాల్లో పలు నర్సింగ్ స్కూల్స్, కాలేజీలపై నర్సింగ్ కౌన్సిల్ ఆధ్వర్యంలోని బృందాలు తనిఖీలు చేశాయి. మొత్తం 23 నర్సింగ్ స్కూల్స్‌పై ప్రాథమికంగా సర్కారుకు ఫిర్యాదులందినట్లు సమాచారం. ఒక్కో నర్సింగ్ ఇన్సిస్ట్యూట్‌కు ఇద్దరేసి చొప్పున మొత్తం 46 మంది అధికారులు తనిఖీలు చేశారు. రెండు రోజుల పాటు తనిఖీల అనంతరం వాటిలో లోపాలు, నిబంధనల పాటించని కాలేజీలపై అకడమిక్ డీఎంఈ నివేదిక రూపొందించి, ప్రభుత్వానికి నివేదించారు.




ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం ప్రభుత్వ ఆదేశాల మేరకు 23 నర్సింగ్ స్కూల్స్‌లో రెండు రోజుల పాటు తనిఖీలు నిర్వహించాం. ఆయా విద్యాసంస్థల్లో ఐఎన్‌సీ నిబంధనల మేరకు అధ్యాపకులు ఉన్నారా? మౌలిక సదుపాయాలున్నాయా లేవా తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. ప్రభుత్వం అనుమతిచ్చిన చోట నే స్కూల్ నడుపుతున్నారా లేదా అనే అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకున్నాం. తనిఖీలకు వెళ్లిన అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా ప్రభుత్వానికి సమగ్ర నివేదికను ఇచ్చాం. మా నివేదిక ఆధారంగా.. నిబంధనల ప్రకారం నడవని నర్సింగ్ స్కూల్స్‌పై చర్యలుంటాయి.

# వాహన యజమానుల నుంచి ప్రైవేటు సిబ్బందితో వసూళ్లు

**రాష్ట్ర వ్యాప్తంగా 12 చెక్‌పోస్టుల వద్ద ఏసీబీ తనిఖీలు**
**రూ.4.18 లక్షల నగదు, చెక్‌పోస్టుల రికార్డుల జప్తు**
**అస్తవ్యస్తంగా రికార్డులు, హాజరు పట్టికల నిర్వహణ**
**ఏసీబీ అధికారుల అదుపులో పలువురు ప్రైవేటు సిబ్బంది**
**విధుల నిర్వహణపై ఆర్టీఏ అధికారుల నిర్లక్ష్యం**
**రవాణాశాఖకు ఏసీబీ అధికారుల నివేదిక**



తెలంగాణలోని, సరిహద్దుల్లోని 12 అంతర్రాష్ట్ర రాష్ట్ర రవాణా సంస్థ (ఆర్టీఏ) చెక్‌పోస్టులు అవినీతి, అక్రమాలకు ఆలవాలంగా మారాయి. ఆయా చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న మోటారు వాహనాల తనిఖీ అధికారులు (ఎంవీఐ).. ప్రైవేటు సిబ్బందిని నియమించుకుని లారీ డ్రైవర్లు, క్లీనర్లు, ఇతర వాహన యజమానుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని తమ తనిఖీల్లో తేలిందని రవాణాశాఖకు ఏసీబీ అధికారులు నివేదికను సమర్పించారు. విధుల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. 12 ఆర్టీఏ చెక్‌పోస్టులపై ఏక కాలంలో ఏసీబీ అధికారులు.. శనివారం అర్ధరాత్రి నుంచి ఆదివారం ఉ దయం వరకూ జరిపిన దాడుల్లో రూ.4,18,880 నగదుతోపాటు ఆయా చెక్‌పోస్టుల రికార్డులను జప్తు చేశారు. చెక్‌పోస్టుల వద్ద పని చేస్తున్న ప్రైవేటు సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం బోరజ్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలో అత్యధికంగా (లెక్కకు మించి ఉన్న) రూ.1.26 లక్షల నగదును జప్తు చేశారు. సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం మాడ్గి శివారులోని అంతర్రాష్ట్ర ఆర్టీఏ చెక్‌పోస్టులో రికార్డులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ నిర్వహణ తీరు అస్తవ్యస్తంగా ఉంది. రికార్డులకు, నగదుకు పొంతన కుదరడం లేదు. విధులు నిర్వహిస్తున్న మోటారు వాహనాల సహాయ తనిఖీ అధికారి (ఏఎంవీఐ) కిరణ్‌కుమార్ సరైన సమాధానాలు చెప్పలేకపోయారు. ఇక, కామారెడ్డి జిల్లా సలాబాత్‌పూర్, భిక్కనూరు మండలం పొందుర్తి చెక్‌పోస్టులో పని చేస్తున్న ముగ్గురు ఆర్టీఏ సిబ్బందితోపాటు వాహనాల యజమానుల నుంచి డబ్బు వసూలు చేస్తున్న ముగ్గురు ప్రైవేటు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నారాయణపేట జిల్లా కృష్ణ మండలం గుడెబల్లూరు, 167వ నంబర్ జాతీయ రహదారిపై గల సరిహద్దు చెక్‌పోస్టుల్లో తనిఖీలు జరిగాయి. తమ తనిఖీల్లో దొరికన నగదుపై మోటారు వాహనాల తనిఖీ అధికారి (ఎంవీఐ) ప్రవీణ్ సరైన సమాధానం చెప్పలేదని మహబూబ్‌నగర్ ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ తెలిపారు. ఎంవీఐ ప్రవీణ్, నలుగురు ప్రభుత్వ సిబ్బందితోపాటు మరో నలుగురు ప్రైవేటు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నట్లు గుర్తించామన్నారు. తమ తనిఖీల సమాచారం తెలుసుకుని ముందస్తుగా దాదాపు రూ.15 లక్షల నగదును సంబంధిత ఆర్టీఏ అధికారి అక్కడి నుంచి తరలించినట్లు ఏసీబీ వర్గాల విశ్వసనీయ సమాచారం. భద్రాద్రి–కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం నాగారం కాలనీ చెక్‌పోస్టు సెక్యూరిటీ గార్డు అప్రమత్తమయ్యే లోపు సాదాసీదాగా వచ్చిన ఏసీబీ అధికారులు ఆఫీసులోకెళ్లి కంప్యూటర్, నగదు, రికార్డులు జప్తు చేశారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం నల్లబండగూడెం చెక్‌పోస్టు వద్ద ఆదివారం తెల్లవారుజామున రెండు గంటలు ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు.

# కర్మను అనుసరించి ఫలితం ఉంటుంది

**మనిషి పాటించే కర్మలను అనుస రించి ఫలితం ఉంటుందని, మనం విషబీజం నాటితే విషపు ఫలాలే వస్తాయని, మంచి బీజం నాటితే మంచి ఫలాలు వస్తాయని శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి మహాస్వామి భక్తుల కు సూచించారు.**

వేములవాడ కల్చరల్, అక్టోబరు 19 : మనిషి పాటించే కర్మలను అనుస రించి ఫలితం ఉంటుందని, మనం విషబీజం నాటితే విషపు ఫలాలే వస్తాయని, మంచి బీజం నాటితే మంచి ఫలాలు వస్తాయని శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి మహాస్వామి భక్తుల కు సూచించారు. ధర్మ విజయయాత్రలో భాగంగా ఆదివారం రాత్రి వేములవాడ క్షేత్రానికి చేరుకు న్నారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్‌లో భక్తులకు అనుగ్రహణభాషణం చేశారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రం ఎంతో పరమపవిత్రమైనదని, మహిమాన్వితమైన క్షేత్రంగా వర్ధిల్లుతుందని అన్నారు. పరమశివుడిని భక్తులు ఎంతో విశేషంగా, సర్వశ్రేష్ఠంగా ఎంతో నమ్మకంతో కొలుస్తారని అన్నారు. భక్తుల సౌక ర్యార్థం, అభివృద్ధి కోసం శాస్త్రోక్త విధానాలతో సంపన్నం చేసేందుకు విశేషంగా అభివృద్ధి జరగా లని ఆకాంక్షించారు. పరమేశ్వర తత్వం అద్భుత మైనదని, ఈశ్వరుడ మంగళకారుడని, ప్రతి ఒక్కరి మంచికోరే తత్వమని తెలిపారు. మనం చేసే పనులతోనే మనం కర్మ ఫలాన్ని అనుభవిస్తామని అన్నారు. ఈశ్వరుడు సర్వాంతర్యామీ అని మంచి చెడులను అర్థం చేసుకునే సంకల్పం ఉండాలని సూచించారు.ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ అభివృద్ధి పనులు

– మంత్రి పొన్నం ప్రభాకర్

శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి మహా స్వామి మార్గదర్శనం మేరకు వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు పక్కా ప్రణా ళికతో చేపడుతామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శ్రీ విధేశేఖర భారతి మహాస్వామి అనుగ్రహ భాషణం చేసేముందు పొన్నం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం రాజన్న ఆలయ అభివృద్ధి అని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిపై స్వామి వారు మార్గద ర్శనం చేయాలని తమ సూచనలతో ముందుకు వెళుతామని విజ్ఞప్తి చేశారు. ఆలయ అభివృద్ధిలో ఎలాంటి రాజకీయాలు లేదని స్పష్టం చేశారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శృంగేరి పీఠా ధితుల సలహాలు, సూచనల మేరకు ముందుకు సాగుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శృంగేరి పీఠాధిపతి అనుగ్రహ భాష



ణంకు ముందు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి కృషితో ఆలయాభివృద్ధికి ముందడుగు వేశామని అన్నారు.భక్తుల విశ్వాసాలు, అభిప్రాయా లు, పండితులు, ఇతర ప్రముఖుల సలహాలు, సూచనల మేరకు అభివృద్ధి పనులు చేపడుతు న్నామని అన్నారు. మొదటి దశలో రే. 76 కోట్లతో ప్రధాన ఆలయ విస్తరణ, అభివృద్ధి,, రూ. 35 కోట్లతో అన్నదాన సత్రం, రూ. 47 కోట్లతో ప్రధాన రహదారి విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఆయన వెంట ఆలయ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ఆలయ ఈవో రమాదేవి తదితరులు ఉన్నారు.

పీఠాధిపతికి ఘన స్వాగతం

వేములవాడ కల్చరల్ : ?శృంగేరి పీఠాధిపతి విధుశేఖర భారతి మహాస్వామి ధర్మ విజయ యాత్రలో భాగంగా వేములవాడకు చేరుకున్నారు. ఆదివారం రాత్రి పట్టణంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, జిల్లా కలెక్టర్ హరిత, ఎస్పీ మ హేష్ బి గీతె, అడిషనల్ ఎస్పీలు శేషాద్రి నిరెడ్డి, చంద్రయ్యలు పూలమాలలు అందజేసి ఘనస్వాగతం పలికారు. భక్తులు భారీ గజమాల సమర్పించారు. మహిళలు హారతులు పట్టారు

# సినిమా




## ప్రముఖ హాస్య నటుడు కన్నుమూత..

ప్రముఖ నటుడు అస్రానీ 84 సంవత్సరాల వయసులో మరణించారు. ఆయన మేనల్లుడు అశోక్ అస్రానీ ఈ వార్తను ధృవీకరించారు. హిందీ సినిమా రంగంలో సీనియర్, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన గోవర్ధన్ అస్రానీ ఈ సాయంత్రం 4 గంటల ప్రాంతంలో దీర్ఘకాలిక అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. రాజస్థాన్‌లోని జైపూర్ నివాసి అయిన అస్రానీ జైపూర్‌లోని సెయింట్ జేవియర్స్ స్కూల్ నుండి విద్యను అభ్యసించారు.

హాస్య నటన రంగానికి అస్రాని అందించిన సహకారం అమూల్యమైనది. అనేక దశాబ్దాలుగా, ఆయన హిందీ సినిమాకు అనేక చిరస్మరణీయ పాత్రలను పోషించారు. ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. అస్రాని కెరీర్ అతని బహుముఖ ప్రజ్ఞ, దీర్ఘాయువుకు నిదర్శనం. ఐదు దశాబ్దాలకు పైగా సినీ రంగంలో రాణిస్తూ.. 350 కి పైగా చిత్రాల్లో నటించారు. హాస్య, సహాయ నటుడిగా ఆయన అత్యంత ముఖ్యమైన సహకారం, ఈ పాత్రలు అనేక ప్రధాన హిందీ చిత్రాలకు వెన్నెముకగా నిలిచాయి.

1970లు అతని కెరీర్ శిఖరాగ్ర స్థాయికి చేరుకుంది. 'మేరే అప్నే', 'కోషిష్', 'బావర్చి', 'పరిచయ్', 'అభిమాన్', 'చుప్కే చుప్కే', 'చోటీ సి బాత్', 'రఫూ చక్కర్' వంటి దిగ్గజ చిత్రాలలో నటించి, అత్యంత క్యారెక్టర్ నటులలో ఒకరిగా ఎదిగాడు. 1975లో విడుదలైన అత్యంత ప్రజాదరణ పొందిన చిత్రం 'విచిత్రమైన జైలు వార్డెన్' పాత్ర మరపురాని సాంస్కృతిక గీటురాయిగా మారింది. కామిక్ టైమింగ్, డైలాగ్ డెలివరీలో అతను తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు.

నటనతో పాటు, అస్రాని చిత్రనిర్మాణంలోని ఇతర కోణాల్లో కూడా చెప్పుకోదగ్గ విజయాలు సాధించారు. ముఖ్యంగా 1977లో విమర్శకుల ప్రశంసలు పొందిన హిందీ చిత్రం 'చల మురారి హీరో బన్నే'లో కొన్ని చిత్రాలలో ప్రధాన హీరోగా విజయవంతంగా మారారు. ఈ చిత్రాన్ని ఆయనే రచించి దర్శకత్వం వహించారు. 'సలాం మేమ్‌సాబ్' (1979) వంటి చిత్రాలతో పాటు తన కెరీర్‌లో అనేక ఇతర చిత్రాలతో దర్శకుడిగా కూడా ఆయన ప్రయత్నించారు. ఆయన పని గుజరాతీ సినిమా వరకు విస్తరించింది, అక్కడ ఆయన ప్రధాన పాత్రలు పోషించి 1970లు, 1980లలో గణనీయమైన విజయాన్ని సాధించారు. బహుళ సృజనాత్మక పాత్రలను అన్వేషించాలనే ఈ సంకల్పం కేవలం నటుడి పరిధికి మించి సినిమా కళ పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తుంది.





## రోజూ నాలుగు ఈ పండ్లు తిన్నారంటే.. బీపీ తగ్గడంతో పాటు గుండె బలంగా ఉంటుంది..!

నేటి వేగవంతమైన,ఒత్తిడితో కూడిన జీవితం అన్ని వయసుల వారిని ఏదో ఒక విధంగా ప్రభావితం చేసింది. ఆహారపు అలవాట్లు క్షీణించాయి. నిద్రలేమి వెంటాడుతోంది. శరీర కార్యకలాపాలు దాదాపు సున్నా అయ్యాయి. అటువంటి పరిస్థితిలో మన శరీరంలో మనం తక్కువ శ్రద్ధ చూపే భాగం అంటే కడుపు ఎక్కువగా ప్రభావితమవుతుంది. సాధారణంగా బొడ్డు కొవ్వు అని పిలువబడే ఉదర కొవ్వు ఆరోగ్యానికి ప్రమాదకరం. ఇది క్రమంగా మధుమేహం, అధిక రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులకు దారితీస్తుంది. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు ఈ సమస్యతో పోరాడుతున్నారు. పరిష్కారంగా వారంతా జిమ్ లేదా మార్కెట్లో లభించే ఖరీదైన, రసాయనాలతో నిండిన ఉత్పత్తుల వైపు చూస్తున్నారు. దీని ప్రభావం నెమ్మదిగా లేదా శాశ్వతంగా ఉండదు. కానీ, ఆయుర్వేద పద్ధతులను ఉపయోగించడం వల్ల బొడ్డు కొవ్వు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. అదేలాగో ఇక్కడ చూద్దాం..

టమాటాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంలో వాత, పిత్త, కఫ సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడతాయి. అవి సహజమైన డిటాక్స్‌గా పనిచేస్తాయి. శరీరాన్ని తేలికగా, శుభ్రంగా, శక్తివంతంగా ఉంచుతాయి. ముఖ్యంగా, వీటిని ఏ వయసు వారైనా ఆహారంలో చేర్చుకోవచ్చు. ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు.

రోజుకు రెండుసార్లు భోజనానికి ముందు 3 నుండి 4 పండిన టమోటాలు తినడం వల్ల బొడ్డు కొవ్వు క్రమంగా తగ్గుతుంది. టమాటాలలోని పోషకాలు శరీర జీవక్రియను పెంచుతాయి. ఇది కొవ్వును వేగంగా కాల్చడానికి సహాయపడుతుంది. టమోటాలలో లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది, ఇది శరీరం నుండి హానికరమైన విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. శరీరం లోపలి నుండి శుభ్రంగా ఉన్నప్పుడు, జీవక్రియ కూడా మెరుగ్గా పనిచేస్తుంది.టమాటాలలో విటమిన్లు ఎ, సి, పొటాషియం, ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటాయి. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. ఇది అతిగా తినకుండా నిరోధిస్తుంది. కేలరీలను నెమ్మదిగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది.

టమోటాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి సాధారణ కడుపు సమస్యలను తగ్గిస్తుంది. అల్పాహారం, రాత్రి భోజనానికి ముందు టమాటాలు తినడం వల్ల వేగవంతమైన ఫలితాలు కనిపిస్తాయి. కొంతమంది రుచి కోసం కొద్దిగా రాతి ఉప్పు, నల్ల మిరియాలు కూడా కలుపుకుంటారు. ఇది మరింత రుచికరమైనదిగా చేస్తుంది. శరీరంలో మంట లేదా వేడిని నివారిస్తుంది.



## పీరియడ్స్ నొప్పులు తగ్గాలా? ఈ సింపుల్ టిప్స్ పాటిస్తే నెలసరిలోనూ ఫుల్ యాక్టివ్..!

మహిళల శరీరంలో పీరియడ్స్ అనేది ఒక సహజ ప్రక్రియ. క్రమం తప్పకుండా ఉండటం ఆరోగ్యానికి చాలా కీలకం. అయితే, చాలా మంది మహిళలకు పీరియడ్స్ అనేది తీవ్రమైన సమస్య. వారు మానసిక స్థితిలో మార్పులనే కాకుండా భరించలేని నొప్పి, తిమ్మిరిని కూడా ఎదుర్కొంటారు. ముఖ్యంగా వారికి పీరియడ్స్ మొదటి మూడు రోజులలో కొందరు తీవ్రమైన నొప్పి, తిమ్మిరిని అనుభవిస్తారు. దీని వలన రోజువారీ పనులు చేయడం కష్టమవుతుంది. చాలా మంది మహిళలు నొప్పి నుండి ఉపశమనం పొందడానికి మందులను ఆశ్రయిస్తారు. కానీ, నొప్పి నివారణ మందులు శరీరంపై అనేక ప్రతికూల ప్రభావాలను చూపుతాయి. మందులకు బదులుగా, మీరు మీ పీరియడ్స్ తిమ్మిరిని ఇంటి నివారణలతో చికిత్స చేయవచ్చునని పలువురు పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బాధాకరమైన పీరియడ్స్ నుండి ఉపశమనం పొందడానికి ఐదు నివారణలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ చూద్దాం..యోగాతో మీ నొప్పిని తగ్గించుకోవచ్చు. మత్స్యాసనంగా పిలువబడే యోగా భంగిమ ఈ సమయంలో చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. ఈ యోగా భంగిమ దిగువ శరీరానికి రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది ఋతు ప్రవాహం సజావుగా సాగడానికి దారితీస్తుంది. అలాగే, మీ ఋతు కాలంలో ఎటువంటి దూకుడు వ్యాయామాలు చేయరాదు. ఈ సమయంలో సోంపు నీటిని తాగవచ్చు. దీనిని తయారు చేయడానికి ఒక గ్లాసు నీరు తీసుకొని ఒక టీస్పూన్ సోంపు గింజలను వేయాలి. ఒక చిటికెడు క్యారమ్ గింజలను కూడా వేసుకోవాలి. తరువాత, ఈ నీటిని బాగా మరిగించి వడకట్టండి. ఋతు నొప్పుల నుండి ఉపశమనం పొందడానికి రోజంతా ఈ నీటిని త్రాగండి. ఇది శరీరంలో చిక్కుకున్న వాయువు, ఉబ్బరం నుండి ఉపశమనం పొందటానికి కూడా సహాయపడుతుంది.

## హే మ్యాన్ కమ్ టు మై క్యాబిన్.. ఫోటోగ్రాఫర్ ను బస్సులోకి రమ్మన్న రోహిత్ శర్మ..

ఆస్ట్రేలియాతో జరగనున్న కీలకమైన రెండవ వన్డే కోసం అడిలైడ్ చేరుకున్న భారత క్రికెట్ జట్టుకు అభిమానులు ఘనస్వాగతం పలికారు. అభిమానులు టీమిండియా ఆటగాళ్లను చుట్టుముట్టారు. సోమవారం సోషల్ మీడియాలో షేర్ చేసిన ఒక వీడియోలో రోహిత్ శర్మ విలేకరులు తమలో తాము మాట్లాడుకుంటుండగా, బస్సులోకి ఆహ్వానిస్తున్నట్లుగా సైన్ చూస్తూ కనిపించాడు. భారత క్రికెట్ జట్టు అడిలైడ్‌కు చేరుకోగానే అభిమానులు, ఫోటోగ్రాఫర్ల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. రోహిత్ శర్మ బస్సులోకి వెళ్ళేటప్పుడు, విలేకరుల వైపు చూసి, ఏదో చెప్పి, వారిని బస్సులోకి ఆహ్వానిస్తున్నట్లుగా ఒక సైగ చేశాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అదే సమయంలో విరాట్ కోహ్లీ అభిమానుల ఆటోగ్రాఫ్‌లు తీసుకున్న తర్వాత టీమ్ బస్సులోకి వెళ్ళాడు.సిరీస్ ఓపెనర్‌లో మిచెల్ మార్ష్, అతని జట్టు చేతిలో ఓడిపోయిన తర్వాత, టీమిండియాకు రెండవ వన్డేలో గెలవడం చాలా ముఖ్యం. మొదటి మ్యాచ్‌లో నిరంతరాయంగా వర్షం అంతరాయాలు ఏర్పడటం భారత్ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవడానికి ప్రధాన కారణం. చివరి సుదీర్ఘ విరామం తర్వాత, మ్యాచ్‌ను 26 ఓవర్లకు కుదించగా, భారత్ 136/9 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియా ఏడు వికెట్లు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది.మొదటి మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ విఫలమైనప్పటికీ, మాజీ భారత ఓపెనర్ సునీల్ గవాస్కర్ రాబోయే రెండు మ్యాచ్‌లలో ఈ అగ్రశ్రేణి ఆటగాళ్లు పెద్ద స్కోర్లు




చేస్తారని సూచించారు. మార్చి తర్వాత మొదటిసారి అంతర్జాతీయ స్థాయిలో ఆడుతున్నందున, వారికి కొంత సమయం ఇవ్వాలని అభిమానులను కోరారు. అతను ఇండియా టుడేతో మాట్లాడుతూ.. "వారు బహుశా ఆస్ట్రేలియాలోని అత్యంత బౌన్సీ పిచ్‌పై ఆడుతున్నారు. ముఖ్యంగా కొన్ని నెలలుగా అంతర్జాతీయ క్రికెట్ ఆడలేని ఆటగాళ్లకు ఇది అంత సులభం కాదు. శుభమన్ గిల్, శ్రేయాస్ అయ్యర్ కూడా రెగ్యులర్‌గా ఆడుతున్నప్పటికీ, ఇది వారికి కూడా సవాలుతో కూడుకున్నది. భారత్ ఇప్పటికీ చాలా, చాలా మంచి జట్టు. రోహిత్, కోహ్లీ రాబోయే రెండు మ్యాచ్‌లలో భారీ స్కోర్లు చేస్తే ఆశ్చర్యపోకండి." గతసారి ఈ రెండు జట్లు అడిలైడ్‌లో వన్డే ఆడినప్పుడు భారత్ ఆస్ట్రేలియాను ఓడించింది. ఈసారి కూడా అదే ఫలితం వస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.




Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.Published by Banka Indira. at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com